

వియోగి

# ఒక కూతురుంటే...

ఎండ ప్రాణాల్ని ఎండగడుతున్నది.

మిట్ట మధ్యాహ్నం.

రోహిణికార్తె ఎండ.

మొహానికి పట్టిన చెమటను రుమాలుతో తుడుచుకున్నారు పంతులు గారు.

గొంతు తడారిపోతున్నది. కాస్త దప్పిక తీర్చుకోవాలనిపించింది.


ఎదురుగా కూల్‌డ్రింక్స్ షాప్! సోడా ఎంతో?

"ఏంసార్! ఏం డ్రింక్ కావాలి?" షాపులోని కుర్రాడు అన్నాడు. అక్కడ యమ రద్దీగా వుంది. కొందరు సోడాలో నిమ్మకాయరసం కలిపించుకుంటున్నారు. కొందరు 'నన్నారు' తాగుతున్నారు. ఇంకా కొందరు కంపెనీ కూల్‌డ్రింక్స్ తాగుతున్నారు టీవీలో వచ్చిన మోడల్సును గుర్తుచేసుకుంటూ.

"సోడా చల్లగా వుందా?" అడిగారు.

"ఐస్ కలిపి ఇమ్మంటారా?" పక్కా బిజినెస్ మ్యాన్ ధోరణిలో అడిగాడు "నిమ్మకాయ వేయాలా?"

"అక్కరలేదు. ఒక్క కూల్ సోడా చాలు,




ఎంత?" ఎంతో తెల్సుకోనిది తాగనన్నట్లు చెప్పారు.

షాపుకుర్రాడు పంతులుగారి వంక విచిత్రంగా చూశాడు. ముందు రేటు ఎవరూ అడగరు. అందులో ఆఫ్టరాల్ వట్టి షోడా రేటు అస్సలు అడగరు. చూడబోతే బాగా బ్రతుకుతున్నట్లుంది ఆయన వాలకం– కాని రేటు అడుగుతున్నాడు. పిసినిగొట్టా?

"అర్థరూపాయి" చెప్పాడు కొంచెం చులకనగా చూస్తూ.

అతను చెప్పగానే పంతులుగారు తాగలేదు.

షాపుకు కొంచెం పక్కకు వచ్చి జేబులో వున్న మొత్తం చిల్లర తీసుకుని లెక్క పెట్టుకున్నారు.

రూపాయి ఎనభై పైసలు.

బస్సు టిక్కెట్టుకు రూపాయిన్నర కావాలి.

మిగిలింది ముప్ఫై పైసలే.

సోడా యాభై పైసలు.

ఇరవై పైసలు తక్కువ పడ్డాయి.

పంతులుగారు బస్సు వస్తుందేమోనని ఎదురు చూస్తున్నారు. ఎంతకీ రావడం లేదు. ఆయన దృష్టి మటుకు కూల్ డ్రింక్ షాపు మీద నుండి మరలడం లేదు. ఎంతోమంది వస్తున్నారు, తాగుతున్నారు, వెళుతున్నారు. ఆయన దాహం మటుకు క్షణక్షణానికి ఎక్కువవుతున్నది.

కాసేపటికి– దప్పికతో చచ్చిపోతానేమోనన్నంత భయం పట్టుకుంది పంతులుగారికి.

ఆయన మెదడు చురుగ్గా పనిచేసింది.

దప్పిక తీర్చుకుని తన స్టేజిలో దిగకుండా ముందు స్టేజిలో దిగితే సరి– పైసలు మిగులుతాయి. అక్కణ్ణించి నడిచి పోవచ్చు.

"ఒక ఐస్ సోడా– బాగా కూల్‌గా వుండాలి" దర్పంగా ఆర్డరిచ్చారు.

షాపు కుర్రాడు పంతులుగార్ని పట్టించుకోలేదు. గిరాకీతో బిజీగా వున్నాడు. విన్నా విననట్టు వుండి పోయాడు నిర్లక్ష్యంగా.

పంతులుగారు రెట్టించారు.

"ఇస్తాను. చూస్తున్నారుగా ఎంత బిజీగా వున్నానో" గొంతులో కొంచెం హేళన కనిపించింది.

పంతులుగారికి రోషం వచ్చి యాభై పైసలు తీసి అక్కడున్న బల్ల మీద పెట్టారు.

షాపు కుర్రాడు ఓ కూల్ సోడా తీసి కొట్టి ఇచ్చాడు వెంటనే.

పంతులుగారు ఆత్రంగా అందుకుని ఓ గుక్క తాగారు.

అమృతం!

చల్లటి తుంగభద్ర నీరు.

తుంగా పీనా–గంగా స్నాన! తాగడానికి తుంగభద్రానదీ నీరే నీరు! స్నానమాడ్డానికి గంగా నది నీరే నీరు! సామెత– నిజమైంది.

అయిపోతుందని కొంచెం కొంచెం సిప్ చేశారు.

చివరి బొట్టు పీల్చి– అప్పుడే అయిపోయిందా అన్న అసంతృప్తితో సీసా అక్కడ పెట్టారు.

రయ్ మని బస్సు వచ్చి ఆగింది.

హడావిడి పడుతూ వచ్చి బస్సు ఎక్కారు.

కండక్టర్ టికెట్ కొట్టడానికొస్తే స్టేజి చెప్పారు.

"అదేంటి! మీరు స్టేట్ బ్యాంక్ దగ్గర దిగాలి కదా! ముందే దిగుతారా?" అనుమానంగా అడిగాడు కండక్టర్.

పంతులుగారు అప్పుడప్పుడు ఆ ప్రాంతానికి రావడం, ఆ సమయంలో ఆ బస్సు ఎక్కడం చాలాసార్లు గమనించాడు కండక్టర్.

"నిజమే కాని నాకు కొంచెం పనుంది. అందుకే ముందు స్టేజిలో దిగుతున్నాను" అబద్ధం చెప్పాల్సి వచ్చినందుకు చింతిస్తూ చెప్పారు.

కండక్టర్ ముందుకెళ్ళిపోయాడు.

కాని పంతులుగారి ఆలోచనలు వెనక్కి వెళ్ళాయి నిజానికి స్టేట్ బ్యాంకు స్టేజిలో దిగినా తను ఇంకో అర కిలోమీటరు పైపే నడవాలి. ఇల్లు చేరుకోవాలంటే ఇప్పుడు ఇంకో అర కిలోమీటరు ఎక్కువైంది. అందరూ తనని చూసి ఈర్ష్యపడుతూ వుంటారు. జీవితంలో చీకూ చింతా లేదంటారు. పంతులు గారిలా కాలు మీద కాలేసుకుని కూర్చోవాలంటారు.

తను అనుభవిస్తున్న వైభవం తనకే తెలుసు!

"మీ స్టేజీ వచ్చింది" కండక్టర్ హెచ్చరించాడు.

పంతులుగారు ఈ లోకంలోకి వచ్చి బస్సు దిగారు.

ఎండ పగబట్టినట్టు చుర్రు మంటున్నది. వడగాడ్పు మొహాన్ని ఈడ్చి కొడుతున్నది. వెచ్చని గాలి ఈ చెవిలో దూరి ఆ చెవిలోంచి వస్తున్నట్లుంది. పంతులుగారు గొడుగు తెరిచారు. అది కూడా ముసల్ది అయిపోయింది తన లాగే! వెట్టిచాకిరీ చేయించాడు దాని చేత. అయినా పాపం ఇంకా మాట వింటూనే వుంది.

'ప్చ్!' ఒక్క నిట్టూర్పు విడిచి కాలు కదిలించారు.

"ఈ వయసులో ఎందుకు నడుస్తారండీ! హాయిగా రెండు రూపాయిలు పడేసి రిక్షాలో పోవచ్చుగా" అని చాలామంది సలహా ఇస్తూ వుంటారు.

"ఆ! పోవచ్చు. రిక్షాలో– రెండు కాకపోతే నాలుగిచ్చయినా పోవచ్చు. కాని నా ఒళ్ళు నాకు ఒంగాలిగా. ఒక్కసారి రిక్షాకు అలవాటైతే నడక తప్పిపోతుంది. అది తప్పిందా మోకాళ్ళ నొప్పులు– అరికాళ్ళ నెప్పులు– పాదాలవాపు వగైరా జబ్బులన్నీ ఒక్కసారి దండెత్తుతాయి. అసలు అమెరికాలో ఫ్యాషన్ కారు అమ్మేసి కాలి నడకన నడవడం తెల్సా! నా ఆరోగ్యానికి విజయరహస్యం ఇదీ!" అని గొప్పగా ఉపన్యాసం ఇస్తారు.

కాని అస్సలు కారణం– ఎప్పుడూ జేబులో కాస్తంత ఎక్కువ డబ్బులుండవు. ఏ పని మీద బయటికి వచ్చారో– ఆ పనికి సరిపోయేటంత బొటాబొటీ డబ్బు మటుకు తీసుకొచ్చుకుంటారు.

అందుకే కేవలం రెండు రూపాయిలు రిక్షా వాడికి ఇవ్వలేక ఆయన రిక్షా ఎక్కలేకపోతున్నారు. ఈ దారుణ సత్యం ఇతరులకు తెలీదు.

ఆయన భార్యకు తెల్సినా ఏమీ చేయలేని పరిస్థితి!

పెద్దవాడు గుర్తొచ్చాడు.

సూర్యం కలకత్తాలో ఓ పెద్ద ఆఫీసరుగా పనిచేస్తున్నాడు. కంపెనీ కారులో తిరుగుతూ వుంటాడు. కాలుకింద పెట్టడం మరచిపోతున్నాడు. సూర్యం పిల్లలు చందు, బిందు కూడా అలానే తయారవుతున్నారు. ప్రతి చిన్న పనికీ కారు కావాలంటారు.

చంద్రం రెండవ కొడుకు. బొంబాయిలో మేనేజరుగా పని చేస్తున్నాడు. మారుతీకారు ఈ మధ్యే కొన్నాడు. అంతకుముందు హోండాలో తిరుగుతూ వుండేవాడు. కోడలు పిల్ల దివ్య కొనమని తెగ పోరిందిట. లోన్ తీసుకుని కొనేశాడు. బొంబాయి వస్తే కారులో తిప్పుతానని రాశాడు.

మూడవవాడు అజయ్! డబ్బు విచ్చలవిడిగా ఖర్చు పెడుతుంటాడు. హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ కంపెనీలో స్టెనోగా వున్నాడు. ఆ మధ్య ఎప్పుడో దాహం వేస్తే వరుసగా ఆరు కూల్‌డ్రింక్స్ ఒక్కోటీ ఆరు రూపాయిల చొప్పున తాగాడట. అయినా దాహం తీరకపోతే ఐస్ క్రీం పార్లర్‌లో పాతిక రూపాయిల ఐస్‌క్రీం తినేశాడట! డబ్బు విలువ తెలీదు వాడికి.

భార్గవ నాలుగోవాడు. తిరుపతిలో లెక్చరర్. మంచి జీతం కాకుండా ట్యుటోరియల్స్- ట్యూషన్ల ద్వారా వేలు సంపాదిస్తున్నాడని వినికిడి.

రాజేంద్ర ఐదోవాడు. కడపలో కంట్రాక్టర్. క్షణం తీరిక లేకుండా తిరుగుతూ వుంటాడు.

ఆలోచనల్తో ఇల్లు చేరిన పంతులుగారి రాకకోసం వారి శ్రీమతి అరుంధతి ఎదురు చూస్తున్నారు.

"అవ్వ! ఇంత ఎండ మండి పోతుంటేనూ- ఇప్ప టివరకూ ఏం రాచకార్యాలు వెలగబెడుతున్నారు. రిటైరై ఐదేళ్ళయినా బిజీ మటుకు తగ్గలేదు. క్షణం తీరికలేదు, దమ్మిడి ఆదాయం లేదు" తన ధోర ణిలో చెప్పుకుపోయారు ఆమెగారు.

"ఇంటికొచ్చి మటుకు ఏం రాచకార్యాలు చేయాలి?" విసుగ్గా అడిగాడు పంతులుగారు.

"కొంపలో ఒంటరిగా నేను ఎలా వుండాలండీ! బిక్కు బిక్కు మంటూ ఒంటరి పక్షిలా ఎదురు చూస్తూ క్షణమొక యుగంగా గడపాలా? మొగ మహారాజులు మీకేం కాలం గడిచిపోతుంది- నాకు గడవద్దూ" తన బాధ వెళ్ళబోసుకుంది ఆవి డగారు.

"అవును- మనవళ్ళతో ఆడుకునే వయసు- ఏదీ ఒక్కడూ లేడుగా- ఉండటానికి ఎనిమిది మంది మనవలు- మనవరాళ్ళు వున్నారు. ఒక్కరూ వచ్చి పది రోజులు కూడా వుండరు. ప్చ్!" నిట్టూర్చారు.

"అది సరేనండీ! అవధానిగాడి పెళ్ళట! రమ్మన మని మీ చెల్లెలు రాసింది."

"ఎప్పుడు? ఎక్కడ?" సంతోషంగా అడిగారు.

"గుంటూరులో - నాలుగు రోజుల్లోనే మనల్ని ఓ వారం ముందుగా రమ్మని వ్రాసిన ఉత్తరం రెండువారాలు ఆలస్యంగా వచ్చింది. పరాయి సంబంధం- అమ్మాయి బ్యాంకు క్లర్కట. ఎప్పుడు వెళదామండి?" అరుందతిగారు అడిగారు ఆశగా.

"చూద్దాం"- నిర్లిప్తంగా ఓ మాట మాట్లాడిలో నికి వెళ్ళారు కాళ్ళు కడుక్కోవడానికి.

భోజనాలు అయి విశ్రాంతి తీసుకుంటున్నవేళ- మళ్ళీ పెళ్ళి కబుర్లు దొర్లాయి -వాళ్ళ మధ్య

"ఏమండీ! రేపు వారం వర్జ్యం తిథి అన్నీ బాగానే వున్నాయి. మనం రేపు బయలుదేరితే సరి పోతుంది. ఓ వారం రోజులుండి రావచ్చు. పైగా మనవాళ్ళను చూసినట్టు వుంటుంది" అరుంధతి చెప్పారు.

"నిజమే. బాగానే వుంటుంది- కాని..." నాన్నారు

# మిగిలిన ఆకాశం కింద!

## నిఖిలేశ్వర్



మెగాసిటీ మెర్క్యురీ వెన్నెల్లో
నిద్రాపావురాన్ని విలువునా మింగుతున్న
చలికొండచిలువకేం తెలుసు కారుణ్యం?
వెన్నెముకలోంచి వణికే ప్రకంపనాలు
పేగులను తిరగేసి ఊపేయగానే
డొక్కలో ముడుచుకోవాలన్నా సొంత గూడేది?
వలసొచ్చిన దిక్కులేని పల్లె బతుక్కి
పరాయి గుప్పిట్లో రోజువారీ ఊపిరి
ఆకలిదప్పుల అవిరామ సమరంలో
చెల్లాచెదరైన వృత్తుల చిరునామాలు!
    ఇప్పుడిక మిగిలిన అనంతాకాశం కింద
    గింజుకుంటున్న పాలిథీన్ గోతాం సంచుల కింద
    ఆరాటంగా తల్లడిల్లుతున్న అవయవాలను
    ఈ రాత్రి మంచు బ్లేడు చల్లగా కసిగా
    కర్కశంగా చీలుస్తూ
    తారురోడ్డు పక్కలో దయతలచే ఆ కాసింత గడ్డిపై
    మళ్లీ మరో సంవత్సరం అంతే నిర్లక్ష్యంగా
    నెత్తురోడ్చి నిట్టూర్పు కూడా వినపడనివ్వదు!
ఎన్ని కబుర్లు చెప్పినా
ఎన్ని ఆర్థిక సూత్రాల వ్యాఖ్యానాలు వల్లించినా
ఇక్కడి శ్రమసారమంతా
నల్లడబ్బు కొవ్వుకు నీలికాంతులద్ది
అంతే అట్టహాసంగా ఆకాశంలోకి ఈ కంకరగుట్టలు
అంతే ఆర్ష సాంప్రదాయానుసారంగా
సంధ్యావందనం చేస్తున్న కొత్త సంవత్సరం –
    భక్తుల సందోహంగా తిరుపతి కొండపైకి
    మార్మోగే ఆర్తనాదంలా చర్చీ గంటల్లోకి
    విలవిలలాడే దీన విలాపంలా అల్లా దయలోకి!!

పంతులుగారు.

"మీకు తీరిక లేకపోవడం నాకు తెల్సు. అవధాని పెళ్ళి! వాడు ఎప్పుడూ చెబుతూనే వుండేవాడు. మనం అందరికంటే ముందొచ్చి అన్ని పనులు చక్కపెట్టి అందరికంటే ఆఖర్న వెళ్ళాలని. పిచ్చి వెధవ! ఎదురుచూస్తూ వుంటాడు. ఇంతకీ కానుకలు ఏం తీసుకువెళదామండీ?" ఉత్సాహంగా అడిగారు.

పంతులుగారు నిర్వేదంగా చూశారు.

"అరూ! ఈ పెళ్ళికి పోకపోతే ఏం?"

"ఆ! వద్దంటారా? మీకు నోరెలా వచ్చింది? ఈ పెళ్ళి పేరుతోనన్నా ఓ వారం రోజులు ఒంటరి జీవితానికి స్వస్తి చెబుదామనుకున్నాను. ఇది కూడా పడనీయరా మీరు?" కోపంగా అడిగారు.

"నిజమే! నాకూ రావాలనే వుంది- కాని మా ఆర్థిక మంత్రి ఊళ్ళో లేడోయ్!" చమత్కారంగా అన్నారు.

"డబ్బు దేముంది- వెధవది. ఎవరివ్వరు? మళ్ళీ పెళ్లి చూడగలమా? ఇంకెంత కాలం వుంటామో" తేలిగ్గా అనేశారు అరుంధతిగారు.

పంతులుగారి గుండెలో గునపంలా తగిలింది ఆ మాట! పోయేలోపల బంధువులందర్నీ మరొక్కమారు చూసుకోవచ్చు. ఇప్పటికే తన తరం వికెట్లు కొన్ని పడిపోయాయి. ఛార్జీలు ఎక్కువే! ఓపికా




సన్నగిల్లింది. దూరాభారం- పోలేరూ, రాలేరూ!

ఏదో శుభకార్యాలకు అందరూ కలవాల్సిందే! అదేపనిగా రావడం పోవడం చాతకాని రోజులు. "ఐదు వందలు కనీసం కావాలి..." భారంగా చెప్పారు పంతులుగారు.

"ఐదొందలేనాండీ - ఎవర్నడిగినా ఇస్తారు" తేలిగ్గా శ్రీమతి చెప్పేసేయడం పంతులుగార్కి కోపం తెప్పించింది.

"ఆ! ఇస్తారు - ఇవ్వరని కాదు - దేహీ అంటే ఎవరైనా ఇస్తారు. కాని ఇచ్చిందగ్గర్నుండి ఎప్పుడు తీరుస్తారు అని వెంటబడతారు. నా పెన్షన్ డబ్బుల్తో ఇల్లు గడవడమే కష్టంగా వుంది. ఇంక ఎప్పుడు బాకీ తీరుస్తాం - ఆలోచించు" గంభీరంగా అన్నారు.

"అదేంటండీ! మనకెవరూ లేనట్టు మాట్లాడతారు. మీరు ఐదుగురు రత్నాల తండ్రి అని మర్చిపోవద్దు" గుర్తుచేశారు అరుంధతిగారు.

"ఆ ! రత్నాలు! నా నెలసరి ఆదాయం యాభై వేలు కాని - ఐదు రూపాయిలు కూడా లేక - ఎప్పుడూ నడిచేపోతుంటాను. రిక్షా కూడా ఎక్కలేను" వ్యంగ్యంగా అన్నారు.

"మీరడిగితే ఎప్పుడు పంపరండి? ఎవరు పంపరు? ఓ కార్డు రాయండి."

"హూ! అడిగి తెప్పించుకోవాలా! వాళ్ళు అడిగారనే నేను పెంచానా? వాళ్ళు అడిగారనే నేను చదువు చెప్పించానా? వాళ్ళు అడిగారనే నేను ఉద్యోగాలు వేయించానా? వాళ్ళు అడిగారనే నేను వాళ్ళ పెళ్ళిళ్ళు చేశానా? వాళ్ళు అడిగారనా నేను రాత్రింబగళ్ళు ట్యూషన్లు చెప్పి వాళ్ళకు ఏ లోటూ రాకుండా చూసింది? చెప్ప అరూ? వాళ్ళకి తెలీదూ - నా ఆదాయం ఎంతో? ఈ కలికాలంలో మనం ఎలా బ్రతకాలో - వాళ్ళు ఆలోచించక్కర లేదూ" ఆయాసం రావడంతో ఆగారు - కళ్ళ

HAPPY DEEPAWALI

ICDS LIMITED
Deposits • Car Finance • Hire Purchase • Lease
Regd. Office: Syndicate House, Manipal – 576 119

Deposits cross Rs.262 crores

ICDS Ltd. Carrying forward a tradition of trust.

For Deposit Application forms, please contact our Branches at:
ANANTAPUR: Sai Nilayam, 1st Floor, Opp.Municipal Office, Hospital Road, Ph: 31021 GUNTUR: 6-7-33, 1st Floor, Hotel Sandhya, 7/1, Arundelpet Ph: 232439 KURNOOL: B.R.P. Complex, 40/326, 1st Floor, Park Road, Gandhinagar Ph: 20497, 23200 RAJAHMUNDRY: Kumari Talkies Road, 7-28-2, T.Nagar Ph: 76636, 78945 SECUNDERABAD: Oxford Plaza, 9-1-129/101, 1st Floor, S.D.Road, Near Deccan Chronicle, Beside Methodist English Church Ph:800448, 7806649 VIJAYAWADA: Labbipet, Bunder Road, ph: 472540, 482183 VISAKHAPATNAM: Kanakatala Complex, 1st Floor, Asilmetta Junction ph: 550404.

Deposits •Car Finance •Hire Purchase •Lease

మూసుకుని పడుకున్నారు.

అరుంధతిగారికి గతం గుర్తుకొచ్చింది. చిన్న బడి పంతులుగా చేరిన పంతులుగారు తన శక్తి సామర్థ్యాలతో పిల్లల్ని ఆకట్టుకుని – విశ్రాంతి ఎరుగకుండా ట్యూషన్లు చెప్పి కుటుంబాన్ని పైకి లాక్కొచ్చారు.

ఒకప్పుడు జాయింట్ ఫ్యామిలీ. పంతులుగారి తల్లి, తండ్రి, తమ్ముళ్ళు, చెల్లెళ్ళు ఆ ఇంట్లోనే వుండేవారు. మళ్ళీ బంధువులు విపరీతంగా వస్తూ పోతూ వుండేవారు. వాళ్ళు వచ్చినప్పుడల్లా విందు భోజనాలు – పిండివంటలు – నెయ్యి గిన్నెలు గిన్నెలు ఖాళీ అవుతూండేది. వచ్చినవారికి బట్టలు పెట్టేవారు.

ఎప్పుడూ ఇల్లు కళకళలాడుతూండేది. పొయ్యి మీద పెద్ద అండాతో అన్నం ఉడకవేసేవారు.

కాలం మారింది.

పెంకుటిళ్ళు పోయి డాబా యిళ్ళు వచ్చాయి.

పూర్వకాలంలో విశాలంగా వున్న ఇళ్ళు రాను రాను కుంచించుకుపోయి - ఇరుకు ఇరుకు గూళ్ళు అయిపోతున్నాయి. అలాగే ఒకప్పటి విశాలమైన హృదయం మారే కాలంతో కుంచించుకుపోయి ఇరుకు హృదయంగా మారిపోయింది.

'మావాళ్ళు' అన్న పదం పోయి 'నావాళ్ళు' అన్న పదం వచ్చేసింది. ఆలికి అన్నం పెట్టడం ఊరికి ఉపకారం చేయడంలాగా తయారైంది. ముగ్గురికి వంట చేయలేని కాలం – చేతకాక – చేతరాక! చేయిరాక.

ఒకప్పటి ఉమ్మడి కుటుంబాలు ఒక రకమైన ఇన్స్యూరెన్స్ కంపెనీలుగా పనిచేశాయి. అనాథలకు రక్షణ కలిగించాయి. కుటుంబంలో ఒకళ్ళిద్దరు అసమర్థులైనా – కొంతమంది సభ్యులకు విధి వక్రించినా కుటుంబ పెద్ద వాళ్ళని ఆదుకునే వాడు సంతోషంగా.

అందరూ కలిసిమెలిసి వుంటూ తలా ఒక పని చేసుకుంటూ పోయేవారు. దానివలన పనిమనుషుల సమస్య వుండేది కాదు – దుబారా వుండేది కాదు. ఒంటరితనం వుండేది కాదు. పెద్దల ముందు గౌరవాభిమానాలుండేవి. పెద్దల వ్యవహార దక్షత లభించేది. ఎవరు చెడిపోయినా వారిని దండించి సక్రమ మార్గంలో పెట్టడానికి వీలయ్యేది.

ఒక విశాల దృక్పథం ఏర్పడేది. అందరూ మన వాళ్ళే అన్న ఒక సంకల్పం కలిగేది.

కానీ నేడు –

పెళ్ళి కాగానే నేను – నా మొగుడు – అంతే! లోకం. అత్త ఎవరో – మామ ఎవరో – మరిది ఎవరో – ఆడపడుచు ఎవరో – అందరూ ఎగస్ట్రా! పనికిరానోళ్ళు! దోచుకు తినేవాళ్ళు! తమ సుఖాలకు అడ్డుపడేవాళ్ళు! గడ్డిపోచకు దీటుకానివాళ్ళు.



సూర్యకిరణ సుస్నాతలై తరువులన్నీ ఒళ్ళారబెట్టుకుంటున్నాయి
అలల రేకుల్ని విప్పార్చింది కోనేటి మొగ్గ
తామర గూటిలో తుమ్మెద కూనకు తేనె జలకాలు
పడమటి శిఖరాల సంతూరుకు శృతి కూర్చి
తెలిమంచు తీవెలపై భూపాలం పలికింది
ఇప్పుడే తెలిసింది...
నా కడుపు కంటిలో
'పాప' కదిలినప్పుడే... .
ఉదర్కపు ఉషోదయం
నా ముందు నిలిచింది
అమ్మా, నేను నెల తప్పాను.

*    *    *

నీ అరచేతి పొత్తిళ్ళలో
కళ్ళుతెరిచిన నాకు
నిన్నిప్పుడే చూడాలనిపిస్తోందమ్మా
నన్ను పురుడుపోసుకున్న పుట్టింటనే
నాకు పురుడు పోసుకోవాలనుంది
నీకు అత్తిల్లయిన నా పుట్టింటనే
నేను అమ్మను కావాలనుంది
అమ్మా, నీ ఒడిలో వాలాలనుంది
నాకైదు నెలలు నిండాయి

*    *    *

పుడమి నన్ను మోస్తున్నట్టులేదు
నేనే పుడమిని మోస్తున్నట్టుంది
కడుపులో వామనావతారం
మూడోపాదం ఎక్కడ పెట్టాలని అడుగుతోంది!

*    *    *

అమ్మా, పాప బావుందా...
నీ కంటికి మరో 'నేను'లా వుందా...
లేక మరో 'నువ్వు'లా వుందా...
తొమ్మిది నెలలు నేను మోశాను
ఆ తొమ్మిది నెలలు నన్ను మోసిన నిన్ను...
'నిన్నే' కనాలనుకున్నానమ్మా!
చెప్పమ్మా, పాప నీలా వుంది కదూ...!
పురుడు పోసుకున్నది నేనైతే
నా పురుటి నొప్పులన్నీ నువ్వే పడ్డావు
బాలారిష్టాలన్నీ తీర్చి
దిష్టి తీసి నన్ను అత్తింటికి సాగనంపావు

*    *    *

అమ్మా, పాపను బళ్ళో చేర్పించారు
కానీ, నా పాప పేరేమిటో
దానింటి పేరేమిటో...
అది నాకేమవుతుందో
దానికి నేనమవుతానో
నాకిప్పుడే తెలిసింది...!

అమ్మా, పాప పేరు పక్కన
నా ఇంటి పేరు లేదమ్మా
అమ్మా, ఇక దాని సర్టిఫికేట్లలో
నా సంతకం కనిపించనక్కర్లేదట!
అమ్మా, నేను కన్న నా పాప ఇంటి పేరేమిటి?
నీకు పుట్టిన నా ఇంటి పేరేమిటి?
నిన్ను కన్న తల్లికి ఇంటి పేరేమిటి?
అమ్మా మన 'ఇంటి' పేరేమిటి?
అమ్మా, 'మన' ఇల్లెక్కడ?!!

–పసుపులేటి గీత

అలాగే జరిగింది - తన కోడళ్ళ విషయంలో. ఎవరూ కలవలేరు - క్రమంగా కొడుకుల్ని కూడా దూరం చేశారు. తల్లిదండ్రుల మీద వుండే మమ కారాన్ని - అనుబంధాన్ని కూడా మాయమాటలు చెప్పి త్రుంచేశారు.

ఎప్పుడో చుట్టపు చూపుగా రావడం - ముళ్ళ మీద వున్నట్టు వుండి వెళ్ళిపోవడం మామూలైంది. బాధ్యతలని విస్మరించిన పక్షులు - రెక్కలొచ్చి వెళ్ళిపోయాయి.

"ఏంటి ఆలోచిస్తున్నావు?" పంతులుగారి ప్రశ్నకు ఈ లోకంలోకి వచ్చారు అరుంధతిగారు.

"నిజమేనండి... ఒక్కసారి సూర్యం తనకు తెలీ కుండా ఓ వెయ్యి పంపాడని వాడి పెళ్ళాం వాడ్ని చాలా కాలం కాల్చుకుతింది. ఇక్కడకొచ్చినప్పు డల్లా ఇంకా సాధిస్తూనే వుంటుంది. అడ్డాలనాడు బిడ్డలు కాని గడ్డాలనాడు కాదు" కళ్ళనీళ్ళొత్తుకు న్నారు.

"బిడ్డల్ని అయితే కనగలం కాని - వాళ్ళతో పాటు వాళ్ళ బాధ్యతల్ని కనలేం కదా!" వేదాంత ధోరణిలో అన్నారు పంతులుగారు.

"ఏమండీ! అవధానిగాడి పెళ్ళికి వెళ్ళకపోతే బావుండదండి. లోకానికి మన సమస్యలేం తెలుసునండి! అందరి దృష్టిలో మనం అదృష్ట వంతులం! మహారాజులం! మనకి బోల్డు గర్వం డబ్బుందని! వెళ్ళక తప్పదండి" జాలిగా అన్నారు.

"సరే - డబ్బు కోసం ప్రయత్నిస్తాను - తప్ప తుందా మరి - మన వెధవ**లు** కూడా కొందరు అక్కడికి తగలడచ్చు. వాళ్ళనీ చూసినట్లవుతుంది" అక్కసుగా - కోపంగా చెప్పారు.

"ఆ! మీ దగ్గర లేకపోతే - దొరక్కపోతే ... ఈ ఉంగరం తాకట్టు పెట్టెయ్యండి. ఇది మన పెళ్ళయిన కొత్తల్లో మీరు చేయించిన ఏకైక నగ!" వేలి నుంచి బంగారవుటుంగరాన్ని బయటికి తీస్తూ అన్నారు ఆమె. ఉంగరంతోపాటు కన్నీళ్ళు బయ టకొచ్చాయి. అవి జాలి జాలిగా ఉంగరం మీద పడ్డాయి.

"అరూ! అక్కరలేదు - ప్రయత్నిస్తాను - అడ గాల్సిన వాళ్ళందర్నీ అడుగుతాను - నెలాఖరు రోజులు - లేకపోతే ఇంత సమస్య అయ్యేది కాదు" దృఢనిశ్చయంతో చెప్పారు పంతులుగారు.

ఆ సాయంత్రం పంతులుగారు పట్టువదలని విక్ర మార్కుడిలా చాలామందిని కలిశారు. అభిమానం చంపుకుని అప్పు కోసం అర్రులు చాచారు. 'మీకే మండీ' అని చాలామంది లౌక్యులు తప్పించుకు న్నారు. కొందరు 'లేదని' మొహమాటం లేకుండా చెప్పేశారు. ఇంకొందరు 'ఫస్టుకిచ్చేట్లయితే ఇస్తామ న్నారు.

ఆఖరి ప్రయత్నంగా రామయ్యగారింటికి వచ్చారు. "ఏమోయ్ పంతులూ! కులాసానా! దారి తప్పి వచ్చావు?" రామయ్య పంతులుగారి కొలీగు - అందుకే చనువు.

"ఏం లేదు - ఓ ఐదొందలు అర్జెంటుగా కావాలి!" చెప్పారు ఆదుర్దాని అణచుకుంటూ.

"బావుంది... షావుకార్లు - అంతా మొగపిల్ల కాయలే - ఎవరికీ ఏడు వేలు తక్కువ లేదు జీతం... ఆడపిల్ల తండ్రిని - నన్నడిగితే నేనెక్క డివ్వను" మందహాసం చేస్తూ రామయ్య చెప్పారు.

"బాబూ! పరిహాసాలకు సమయం కాదు. ఉంటే ఇవ్వు. నీ దగ్గర వుంటుందని నాకు తెలుసు - కావాలంటే వడ్డీ తీసుకో!" సీరియస్‌గా అన్నారు.

"హూ! పంతులూ! అయితే నీ దగ్గర నన్ను వడ్డీ తీసుకోమంటావు. ఆ మాట ఇంకోడంటే నాలుగు తన్నేవాడ్ని. రిటైరయ్యేదాకా ఒకే స్కూల్లో పనిచాం - అందుకే ఏమీ అనలేను."

"అందుకే బాబు - తొందరగా ఇస్తే - నేనూ వీలైనంత తొందరగా ఇస్తాను"

"నాకు తెలీదూ! పరాయి సొమ్మును పాపంతో సమానంగా చూసేవాడివి. ఇస్తాను. నిన్ననే అమ్మాయి పంపింది - పండక్కి బట్టలు కొను క్కోమని. ఈ వయసులో ఏం కొనుక్కుంటాంలే - అవి నీకిస్తాను" రామయ్యగారు చెప్పారు ఐదొం దలు యిస్తూ.

అవధాని పెళ్ళి కళ్యాణ మండపంలో జరిగింది. రంగరంగ వైభవంగా జరిగిందన్నారు. బ్రహ్మాండమైన మండపం - పూల డెకరేషన్! మంగళవాయి ద్యాలు - వంటవాళ్ళు - ఓ భలే సందడి!

కాని పంతులుగారికి పూట పెళ్ళిలానే కనిపిం చింది. ఒక్కపూటే విందు భోజనం జరిగింది. అంతకు ముందు రాత్రి మరీ ఆత్మీయులకి భోజ నాలు పెట్టారు. పెళ్ళయిన మధ్యహ్నమే బంధుమి త్రులు చాలామంది వెళ్ళిపోయారు.

ఆ ఒక్కపూట భోజనంలో కూడా కనీసం రెండు కూరలు - రెండు పచ్చళ్ళు కనపడలేదు. రెండు స్వీట్లు వేసినా - వాటి సైజు చాలా కుంచించుకు పోయింది. మిక్సరు శాంపిల్‌కు వేశారు - మళ్ళీ ఎవరూ అడగలేదు.

అసలు వడ్డన రెండవసారి జరగలేదు. అన్నం శాంపిల్‌కు వేసినట్టు వేశారు. ఎవరూ అడిగి అడిగి వేయలేదు.

చాలా పదార్థాలు మిగిలిపోయాయి. అన్నీ చెత్త కుండీపాలు!

కనీసం వచ్చిన అతిథుల్ని ఆప్యాయంగా పలక రిస్తూ కొసరి కొసరి వడ్డించకపోయినా - పుష్క లంగా ఒక్కసారన్నా వడ్డిస్తే ఇంత వేస్టు అయ్యేవి కావు - అందరూ తృప్తిపడేవాళ్ళు.

మనసులు చిన్నవైపోవడంతో వడ్డించే చెయ్యి కూడా చిన్నదైపోయింది. అంతా ఫ్యాషన్! తింటే తిన్నారు - ఛస్తే చచ్చారు. ఇంకా మాట్లాడితే బఫే మీల్సు! నిలబడి తినండి. అంతే! మీ ఖర్మ!

పంతులుగారికి పాత పెళ్ళిళ్ళు గుర్తుకొచ్చాయి. ఆకాశమంత పందిరివేసి, భూదేవంత అరుగు వేసి - వారం రోజులు వీధి వీధంతా హోరెత్తిపో యేది. ఊళ్ళోని కుక్కలన్నీ అక్కడి చెత్తకుండీ దగ్గరే కాట్లాడుకుంటూ వుండేవి.

పెళ్ళికి ఎంతోమంది బంధువులతోపాటు అజయ్, భార్గవలు కూడా వచ్చారు. చెప్పుల్లో కాళ్ళు పెట్టుకు వచ్చారు. ఎంత వుండమన్నా ఒక్క రోజు కూడా వుండలేదు.

అజయ్ పెళ్ళిలో భారీగా ఖర్చుపెట్టాడు కాను కలని - ఫోటోలని. కనీసం ఒక వెయ్యి పైన ఖర్చు పెట్టి వుంటాడు. భార్గవ కూడా బాగానే ఖర్చు చేశాడు. కానుకలు తీసుకురావడానికి - పెళ్ళి కోసం కొత్తబట్టలు కొనుక్కోవడానికి వగైరా.

ఒక్కరన్నా తామిద్దర్నీ వచ్చి ఓ నెల రోజులు వుండమంటారేమోనని ఎదురు చూశారు పంతు లుగారు. ఊహూ! ఆ మాటే రాలేదు. "కర్నూలు ఎప్పుడు వెళతారు" అని అడిగారు అంతే!

భార్గవ నోరు తెరవకముందే కోడలు గాయత్రి

## కవి చూపు

ఎక్కడ చూసినా ఏడుపే కనిపిస్తుంది నీకు
మనిషి గుండె నిండా రక్తం బదులు కన్నీరు-
జగమంతా యుగమంతా కన్నీరే కన్నీరంటావు
కలలలో సైతం కన్నీటి అలలనే కంటావు
కవిగా కన్నీటి పాటలే కడతానంటావు
విషాదాంత నాటకమేనా విశాల మానవ జీవితం?

మట్టిని తవ్వితే వచ్చేది కన్నీరంటావు
మనిషిని చిగిర్చి పండించే అమృతమది
గంగానది హిమాలయాల కన్నీరవుతుందా?
జడత కరిగి పారుతున్న జీవనమది

పొంగిన కెరటం సముద్రం కన్నీరు కాదు కదా!
నిర్వీర్య నిశ్చలతను భంగపరచు అలజడి అది
కటకటాల వెనుక కదిలేదీ కన్నీరేనా?
గోడలు కూల్చ మదులు తిరుగుతున్న కదలి అది
మంటలు అగ్నిహోత్రుని కన్నీరు కానే కాదు
కన్నీటిలో బడబాగ్నిని రగిలించే సెగలవి
రాలిన పూలు చెట్టు కన్నీ రెట్లా, కవీ!
పోరులో వొరిగిన అన్నలపై కురిపించే అనురాగాలవి

\- జీడి

అతన్ని హడావిడిగా లాక్కుపోయింది - ఎక్కడ అత్తమామల్ని రమ్మంటాడోనని.

అజయ్ డైరెక్టుగానే చెప్పాడు "నా ఇల్లు చాలా చిన్నది - మీ మడీ ఆచారాలు - నీటికి ఇబ్బంది" అని - "కోడలుతో మీరు అడ్జెస్టు కాలేరు" అని చెప్పాడు.

పెళ్ళి జరిగి నాలుగు రోజులు గడిచిపోయాయి. ఎంత మోడరన్ పెళ్ళి అయినా - ఎంత రన్ చేసినా - కొంత కాలక్షేపం జరిగింది. బంధు మిత్రుల్ని కలుసుకోవడం - పండుటాకులను పల కరించడం... లేని సభ్యుల కోసం బాధపడడం వగైరాలతో.

పంతులుగారికి తను చేసిన బాకీ గుర్తుకొచ్చేది. కొడుకులు గాని - కోడళ్ళు గాని డబ్బులిస్తారని చూశారు. కాని ఎవరికీ వారికి సరిపోయినంత డబ్బులున్నట్టు లేవు. కనీసం అవధాని బట్టలు పెట్టకుండా క్యాష్ వుంచుకోమని ఇస్తాడేమోనని ఎదురుచూశారు.

ఆశ నిరాశయింది.

ఖరీదైన బట్టలు పెట్టాడు అవధాని.

దంపతులిరువురూ వచ్చి కాళ్ళకు నమస్కరించారు.

"ఒరేయ్! అవధానీ! పెళ్ళి చేసుకోవడంలో తప్పు లేదు. నీ దంటూ ఒక సంసారం ఏర్పరచుకోవ




డంలో తప్పు లేదు. కాని నీ సుఖాలలో - వాళ్ళ సుఖాలను త్యాగం చేసి పెంచిన నీ తల్లిదండ్రుల్ని మర్చిపోవడం తప్పురా" కౌగలించుకుంటూ చెప్పారు.

అవధాని పెళ్ళాం చురుగ్గా ఆయన కళ్ళల్లోకి చూసింది.

"ఒకవేళ - నువ్వు వేరే ఊరుకు ట్రాన్స్‌ఫర్ అయితే మీ వాళ్ళ కోసం ఇంత అని పంపుతూ వుండరా!" చెప్పారు.

"అదేంటి బావా! వాడికి ఏవేవో చెబుతావు - కోడల్ని మరీ ఏరి తెచ్చుకుంది మాలో కల్సిపోవాలనేగా" - అవధాని తల్లి - అదే - అరుంధతి చెల్లి ఆక్రోశం.

ఆ రోజు బయలుదేరుదామనుకుంటుండగా - శాస్త్రి ఊడిపడ్డాడు ఉరుములేని పిడుగులాగ.

"సారీ! పెళ్ళికి రాలేకపోయాము. కాస్త కొత్త జంటను చూసి పోదామని వచ్చాను. ముచ్చటగా వున్నారు" అంటూ శాస్త్రిగారు బోల్డుసంతోషపడి పోతూ బోల్డన్ని కబుర్లు చెప్పకొచ్చారు.

శాస్త్రిగారు అంటే పంతులుగారికి బాల్య స్నేహితులు - వృత్తిరీత్యా వేరయిపోయి ఊళ్ళు పట్టుకు తిరిగారు. అరుదుగా కలుసుకుంటూ వుంటారు.

శాస్త్రిగారికి నలుగురు కొడుకులు - ఒక్కతే కూతురు. భోజనాలయింతర్వాత ఆరుబయట వెన్నెల్లో డాబా మీద పడుకున్నారు కబుర్లు చెప్పకుంటూ.

"పంతులూ! నీకు గుర్తుందా? నాకు ఆడపిల్ల వుట్టిందని ఆ రోజుల్లో నేను వాపోయాను. చాలా రోజులు బాధపడ్డాను. మైనస్ వుట్టింది అనుకునే వాడ్ని. నీకేం అంతా ప్లస్సే అనేవాడిని. కాని నా ఊహ పొరపాటురా" బాధగా అన్నారు.

"ఏం? కట్నం ఇవ్వలేదా?" పంతులుగారు అడిగారు.

"లేదురా! ఉన్న నలుగురు కొడుకులు కోడళ్ళ చేతిలో కీలుబొమ్మలై మమ్మల్ని పట్టించుకోలేదురా! ఇప్పుడు మాకు కూతురే గతిరా! దానింట్లోనే మేమిద్దరం హాయిగా వుంటున్నాం" చెప్పారు శాస్త్రి.

"అయ్యో! ఐదుగురు మొగపిల్లల్ని కన్నాకాని - ఒక్క ఆడపిల్లని కనుంటే ఎంత బాగుండేది" పంతులుగారు నిట్టూర్చారు.


IS: 4985 ISI

నీటి పైపుల సమస్యకు
సమర్థవంతమైన పరిష్కారము

®




ఎంచుకోండి అత్యుత్తమ నాణ్యతగల, అత్యధిక మార్కెట్ డిమాండ్‌గల, APL మరియు ISI ముద్రగల VIMAL బ్రాండ్ రిజిడ్ P.V.C. కేసింగ్ మరియు HDPE పైపులు మీ వ్యవసాయము, బోర్‌వెల్స్, గృహ మరియు పారిశ్రామిక అవసరముల కొరకు 20 MM to 315 MM వరకు లభించును.

నిర్దిష్ట ప్రత్యేకతలు

జీవితకాలం మన్నిక, ఉష్ణ నిరోధకము, పగలవు, పొదుపైనవి, సొమ్ముకు నమ్మకమైన విలువ, అత్యున్నతమైన ఎంపిక.

తయారు చేయువారు:

ఆంధ్రా పైప్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : 11-4-671, రెడ్ హిల్స్, హైదరాబాదు - 500 004
ఫోన్స్ : 222733, 390397; ఫ్యాక్స్ నెం: 040-390390